# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి :02 | సంచిక : 106 | పేజీలు :08 | ఎడిటర్ వి శ్రీనివాసరావు | శుక్రవారం జులై 04 2025


## అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

2

-టీచర్లుగా పదోన్నతికి వయోపరిమితి పెంపు
-45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం
-రాష్ట్రవ్యాప్తంగా 4,322 మందికి ప్రయోజనం
-కీలక ఫైలుపై మంత్రి సీతక్క ఆమోద ముద్ర

## 'మనబడికి మహా న్యూస్'... ఛానల్‌ను మెచ్చుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

-'మనబడికి మహా న్యూస్' కార్యక్రమాన్ని ప్రశంసించిన మంత్రి నారా లోకేశ్
-ప్రభుత్వ పాఠశాలల్లోని సంస్కరణలను చూపించడంపై హర్షం వ్యక్తం
-సోషల్ మీడియా వేదికగా మహా న్యూస్ ఛానల్‌కు అభినందనలు
-ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తామని వెల్లడి
-ఛానల్ యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు



2

## "నేను తప్పు చేయలేదు".. సిట్ కస్టడీకి వెళ్తూ జైలు వద్ద చెవిరెడ్డి కేకలు

-లిక్కర్ కేసులో మూడో రోజు సిట్ కస్టడీకి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
-జైలు నుంచి తరలిస్తుండగా "నేను తప్పు చేయలేదు" అంటూ కేకలు
-తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపణ
-ఆయనతో పాటు వెంకటేష్ నాయుడిని కూడా ప్రశ్నిస్తున్న సిట్



# హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ:

-మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్
-వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
-పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ
-తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
-15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి

తెలంగాణ రాజధాని హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ విభాగాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఒక 'ఫ్యూచర్ సిటీ'ని అందిస్తోందని పేర్కొన్నారు.

2



# అరెస్ట్ ఎప్పుడు చేస్తారు? ఎదురుచూస్తున్నా...

### - ప్రభుత్వానికి పేర్ని నాని సవాల్

-తన అరెస్ట్‌పై వస్తున్న వార్తలను ఖండించిన మాజీ మంత్రి పేర్ని నాని
-ఎఫ్ఐఆర్ లేకుండా అరెస్ట్ ఎలా చేస్తారో చూస్తానంటూ వ్యాఖ్య
-దమ్ముంటే అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి బహిరంగ సవాల్
-ఇదంతా ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని ఆరోపణ

2



# కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

### -: వైఎస్ షర్మిల

-నెల్లూరు జిల్లా కరేడు రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
-ఇండోసోల్ సోలార్ ప్లాంట్ కోసం భూసేకరణపై పీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం
-గ్రామ సభలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నియంతృత్వ పోకడ అని విమర్శ
-మూడు పంటలు పండే భూములను లాక్కోవద్దని ప్రభుత్వానికి డిమాండ్
-భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని షర్మిల హెచ్చరిక

నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని పొలాలను నాశనం చేసి పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కరేడు రైతుల భూముల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కంపెనీకి అనుమతులు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా ఊరినే ఖాళీ చేయించేలా భూములు కేటాయించాలని చూడటం అన్యాయమని

2



# దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం

ఘనా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం
ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుందని హామీ
ముప్పై ఏళ్ల తర్వాత ఘనా వెళ్లిన భారత ప్రధానిగా గుర్తింపు



2

# టీడీపీకి నిజమైన బ్రాండ్ కార్యకర్తలే

ప్రభుత్వ పరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ఎంత ముఖ్యమో, వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనతో పాటు పార్టీ కార్యక్రమాలకు తాను సమాన ప్రాధాన్యత ఇస్తున్నానని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు కూడా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. "సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, దీని ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని చంద్రబాబు తెలిపారు. "అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే, ఆ టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారుతున్నారేమో కానీ, కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు" అని అన్నారు.

కుప్పం నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం
సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారంపై కేడర్‌కు దిశానిర్దేశం
పనులు చేయడమే కాదు, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కూడా ముఖ్యం అని స్పష్టీకరణ
ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకునే నాయకులను ఉపేక్షించేది లేదని తీవ్ర హెచ్చరిక
కుప్పంలో అన్నీ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు తిప్పుతామని హామీ

2





# కేటీఆర్, హరీశ్ రావులను తాము లెక్కలోకి తీసుకోబోం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ఆయన వస్తే ప్రతిపక్షాలు కోరుతున్న అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఉన్నతాధికారులతో రోడ్ల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులను తాము అసలు లెక్కలోకే తీసుకోవడం లేదని కోమటిరెడ్డి అన్నారు. "నేను హరీశ్ రావు, కేటీఆర్ మీద మాట్లాడను. కేసీఆర్ మాట్లాడితే మాట్లాడతాను. వీరు ఫ్లోర్ లీడర్లు ఏమీ కాదు. మాజీ మంత్రులు, ప్రస్తుతం ఎమ్మెల్యేలు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో తాము కీలక పాత్ర పోషించామని, రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ తప్పుఒప్పులపై చర్చించాలంటే ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ సభకు రావాలని డిమాండ్ చేశారు.

# టీడీపీకి నిజమైన బ్రాండ్ కార్యకర్తలే

గత ప్రభుత్వంలో పెన్షన్లలో కోతలు విధించారని, కానీ తాము అర్హులందరికీ పెన్షన్లు అందిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో కుప్పంకు ఎయిర్‌పోర్ట్ రానుందని, నియోజకవర్గంలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులే నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 100 శాతం సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని, మల్లప్పకొండ వంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హంద్రీ-నీవా జలాలతో కుప్పంలో కరవు అనే మాటే లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ప్రజలకు మేలు చేసే వారే తనకు దగ్గరగా ఉంటారని, ఎవరైనా ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంటే వారిని నిర్మొహమాటంగా పక్కన పెడతానని స్పష్టం చేశారు. ఈ ఫార్ములా కేవలం కుప్పానికే కాదని, రాష్ట్రవ్యాప్తంగా వర్తిస్తుందని తేల్చిచెప్పారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం పూర్తి చేయాలని, పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచాలని కార్యకర్తలకు ఆయన లక్ష్యం నిర్దేశించారు.



# వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగం చేయడం ఎంతో పుణ్యం

## డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రఘురాం రెడ్డి

తుగ్గలి ,జులై 03

వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగం చేయడం ఎంతో పుణ్యం అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రఘురాం రెడ్డి అన్నారు. గురువారం పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన పబ్లిక్ హెల్త్ నర్సు లక్ష్మీదేవి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన లక్ష్మీదేవి హెల్త్ అసిస్టెంట్ గా, సూపర్వైజర్ గా, పబ్లిక్ హెల్త్ నర్స్ గా ఈ ప్రాంతంలో పనిచేసి ఎంతో మంది పేదలకు వైద్యం అందించి ఈ ప్రాంత ప్రజల మన్నలను పొందారని తెలిపారు. పదవీ విరమణ చేసిన లక్ష్మీదేవి మాట్లాడుతూ తన పదవీకాలం ఎక్కువ గా పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేశానని, ఈ ప్రాంత ప్రజలు తనను ఎంతో ఆదరించారని, వారు ఆదరణను ఎప్పటికీ మరువనన్నారు. అలాగే తనతో పనిచేసిన వైద్య సిబ్బంది, వైద్యులు కూడా తనకు ఉద్యోగరీత్యా సహకారం అందించారని వారి సహకారం కూడా మరువనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి లు డాక్టర్ ఎం. ఎం. పాషా, డాక్టర్ సుజాత, ఏపీ ఎన్జీవో సంఘం నేత సాయిబాబా, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం నేత టిఎండి హుస్సేనీ, ఎం పి హెచ్ ఈవో బండయ్య, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పరమేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్స్ .

**-ఐవిఆర్ఎస్ కాల్స్ అవేర్నెస్ కల్పించడం.**

**-పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో ఎం. నరసింహులు.**



పత్తికొండ, జూలై 03, :

పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీ లో ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కు సంబంధించి శానిటేషన్ మరియు కాలువలు శుభ్రపరచటం మరియు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేయటం కలెక్షన్ చేసిన చెత్త సంపద కేంద్రానికి తరలించడం తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మరియు వర్మి కంపోస్ట్ తయారు చేయడం జరుగుతుంది మరియు స్పెషల్ డ్రైవ్ కింద ప్రజలకు అవేర్నెస్ కల్పిస్తూ డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేస్తూ వారికి ప్రతిరోజు ట్రాక్టర్లు ఆటోలు మరియు ట్రై సైకిల్స్ ప్రతి ఇంటి దగ్గరికి పంపుతూ చెత్త సేకరించడం జరుగుతుందని పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో ఎం నరసింహులు వీధులు అన్ని పరిశీలించి పరిశుభ్రత చేయించడం ప్రజలతో మాట్లాడడం జరుగుతుంది.ఇందులో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్ మద్రి స్వామి గ్రామపంచాయతీ వాటర్ మెన్ రామకృష్ణ , నరసన్న,పాల్గొనడం జరిగింది.

# హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ:

"రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'విజన్-2047' ప్రణాళికను రూపొందించాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్లు పని చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పించి, వారి వ్యాపారాలు లాభదాయకంగా సాగేలా చూసే బాధ్యత మాది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అభివృద్ధిలో తెలంగాణ.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడుతోందని తెలిపారు.అంతకుముందు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తయారీ రంగం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ఆమోదించిందని గుర్తుచేశారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం 4,200 దరఖాస్తులు రాగా, వాటిలో 98 శాతం దరఖాస్తులను కేవలం 15 రోజుల్లోనే పరిష్కరించామని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం

"భారతదేశంలో సుమారు 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన విన్న ఘనా పార్లమెంట్ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. వారి స్పందనను గమనించిన ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించారు. ఆఫ్రికా దేశమైన ఘనాలో పర్యటిస్తున్న ఆయన, గురువారం ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రజాస్వామ్య వైవిధ్యం, దాని స్ఫూర్తి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.దేశంలోని వివిధ రాష్ట్రాలను భిన్నమైన పార్టీలు పాలిస్తున్నాయని, 22 అధికారిక భాషలతో పాటు వేల సంఖ్యలో ఇతర భాషలు ఉన్నాయని మోదీ తెలిపారు. ఈ భిన్నత్వమే భారతీయుల విశాల హృదయానికి కారణమని, అందుకే ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులు అందరితో సులభంగా కలిసిపోతారని వివరించారు.ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఘనా దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశ ప్రభుత్వం ఆయనను సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ అవార్డును 140 కోట్ల మంది భారతీయులకు అంకితమిస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు.2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మోదీ పునరుద్ఘాటించారు. ఆఫ్రికా అభివృద్ధి ప్రయాణంలో భారత్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జీ20 కూటమిలో ఆఫ్రికా యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.

# సివిల్ సప్లై హమాలీలకు డ్రైవర్ మామూలు పెంచాలి - సిఐటియు

పత్తికొండ ,జూలై 03



పత్తికొండ పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న సివిల్ సప్లై గోడౌన్ ముందు గురువారం సిఐటియు అనుబంధ సంఘం సివిల్ సప్లై గోడౌన్ హమాలీల యూనియన్ నాయకులు శీను ఆధ్వర్యంలో సివిల్ సప్లై అన్లోడ్ లారీలను నిలుపుదల చేసి సివిల్ సప్లై గోడౌన్ హమాలీలకు డ్రైవర్ మామూలు పెంచాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ మండల సిఐటియు కార్యదర్శి డి. గోపాల్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దస్తగిరి, సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలకు జిల్లాలో డ్రైవర్ మాములు 60 రూపాయలు ఇస్తున్నారని పత్తికొండ సివిల్ సప్లై గోడౌన్ హమాలీలకు ఆరు సంవత్సరాల నుండి డ్రైవర్ మామూలు పెంచకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ కనీసం ఆ ఊసైన ఎత్తకపోవడం ఎంతవరకు సమంజసం అని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా హమాలీల ఆధ్వర్యంలో ధర్నా నిరసనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గోడౌన్ హమాలీలు ఆచారి, సురేంద్ర, లచ్చి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ సిమెంట్ లైనింగ్ పనులు పరిశీలన ...సిపిఎం

పత్తికొండ , జూలై 03



హంద్రీనీవా కాలువ సిమెంట్ లైనింగ్ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని సమాచారంతో సిపిఎం పార్టీ బృందం పరిశీలన చేయగా ఏ మాత్రం నాణ్యతలేనటువంటి పనులను చేస్తుండగా సీపీఎం పార్టీ నాయకత్వం అడ్డుకుంది అధికారులు అక్కడి నుంచి పరార్ కావడంతో వెంటనే అధికారపై చర్యలు తీసుకోవాలని నాసిరకం పనులను ఆపాలని రాస్తారోకో చేశారు అనంతరం పోలీసులు జోక్యం చేసుకొని అధికారులతో మాట్లాడుతామని చెప్పడంతో ధర్నా కార్యక్రమం విరమించారు విరమించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మండల కమిటీ సభ్యులుదస్తగిరి గంగన్న రవిచంద్ర ప్రజానాట్యమండలి కార్యదర్శి రమేస్ కాసిం రంగప్ప డివైఎఫ్ఐ అధ్యక్షులు దుగ్గెన్న రాజశేఖర్ పాల్గొన్నారు

# కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం: వైఎస్ షర్మిల

ఈ మేరకు కరేడు రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. "కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8,458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దంటున్న రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు... అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు" అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

తెలంగాణలోని అంగన్వాడీ సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్తను అందించింది. అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి పొందేందుకు ఉన్న గరిష్ఠ వయోపరిమితిని పెంచుతూ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ద్వారా వేలాది మంది సహాయకులకు ప్రయోజనం చేకూరనుంది.ఇంతవరకు అంగన్వాడీ సహాయకుల నుంచి టీచర్లుగా పదోన్నతి పొందాలంటే గరిష్ఠ వయసు 45 ఏళ్లుగా ఉండేది. తాజాగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఈ నిబంధనను సవరించి, వయోపరిమితిని 50 ఏళ్లకు పెంచింది. ఈ మార్పునకు సంబంధించిన ఫైలుపై ఆ శాఖ మంత్రి సీతక్క గురువారం సంతకం చేసి ఆమోదం తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న 4,322 మంది అంగన్వాడీ సహాయకులకు పదోన్నతి పొందేందుకు మార్గం సుగమమైంది. మంత్రి ఆమోదం లభించడంతో ఈ అంశంపై అధికారిక ఉత్తర్వులు త్వరలోనే వెలువడనున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి

# 'మనబడికి మహా న్యూస్'... ఛానల్‌ను మెచ్చుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సంస్కరణలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాలపై 'మనబడికి మహా న్యూస్' పేరిట ప్రత్యేక కథనాలను ప్రసారం చేస్తున్న 'మహా న్యూస్' ఛానల్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మేము చేపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలు "మనబడికి మహా న్యూస్" పేరుతో ప్రసారం చేస్తున్న మహా న్యూస్‌కు అభినందనలు. దేశంలోనే సమున్నతంగా నిలిచేలా కూటమి ప్రభుత్వం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి ఒకేసారి మహా న్యూస్ చేస్తున్న ఈ ప్రసారాలు ప్రభుత్వ విద్యా వికాసానికి ఎంతో దోహదం చేస్తాయి. తొలిసారిగా ప్రభుత్వ విద్యాలయాల్లో జరిగిన మంచి గురించి నాన్ స్టాప్ కథనాలు చేస్తున్న మహా న్యూస్ యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అంటూ ట్వీట్ చేశారు.

# అరెస్ట్ ఎప్పుడు చేస్తారు? ఎదురుచూస్తున్నా...

తన అరెస్ట్ గురించి కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో స్పందించారు. తనపై ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, అలాంటప్పుడు అరెస్ట్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. దమ్ముంటే తనను అరెస్ట్ చేయాలంటూ ప్రభుత్వానికి ఆయన బహిరంగంగా సవాల్ విసిరారు.గురువారం మచిలీపట్నంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమైన అనంతరం పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. "గత నెల రోజులుగా నన్ను అరెస్ట్ చేస్తారని కొన్ని మీడియా సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. నేను పారిపోతాననే ఉద్దేశంతో ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారు. కానీ నేను ఎక్కడికీ వెళ్లను, ఇక్కడే ఉంటాను" అని ఆయన తేల్చిచెప్పారు. ఇది కేవలం పచ్చ మీడియా చేస్తున్న విష ప్రచారమని, వారి సునకానందం కోసమే ఇలాంటి రాతలు రాస్తున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ప్రజల దృష్టిని మరల్చేందుకే (డైవర్షన్ పాలిటిక్స్) తన అరెస్ట్ అంశాన్ని తెరపైకి తెచ్చారని పేర్ని నాని ఆరోపించారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్రపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులు జరుగుతుంటే రాని ఆనందం, నన్ను అరెస్ట్ చేస్తే మంత్రి కొల్లు రవీంద్ర కళ్లలో కనిపిస్తుందట. ఇంతకంటే శాడిజం ఉంటుందా?" అని నాని ప్రశ్నించారు.ఒకవేళ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసినా, తాను చట్టపరంగా, న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. న్యాయస్థానాల్లో పోరాడి, బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ వైఎస్ జగన్ జెండాను మోస్తానని అన్నారు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో తనపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, బందరులో ఇచ్చిన ప్రతి పట్టా రికార్డులు ప్రభుత్వ వెబ్‌పోర్టల్‌తో పాటు అన్ని సంబంధిత కార్యాలయాల్లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

# "నేను తప్పు చేయలేదు"..

## సిట్ కస్టడీకి వెళ్తూ జైలు వద్ద చెవిరెడ్డి కేకలు

లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మూడో రోజు విచారణ నిమిత్తం సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. అయితే, జైలు నుంచి ఆయన్ను విచారణకు తరలిస్తున్న సమయంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. "నేను ఏ తప్పు చేయలేదు, నాపై తప్పుడు కేసులు పెట్టారు" అంటూ చెవిరెడ్డి గట్టిగా కేకలు వేయడం అక్కడ కలకలం సృష్టించింది.వివరాల్లోకి వెళితే, లిక్కర్ కేసుకు సంబంధించి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు వెంకటేష్ నాయుడిని కూడా సిట్ అధికారులు గురువారం కస్టడీకి తీసుకుని ప్రశ్నించనున్నారు. ఈ క్రమంలో వారిని జైలు నుంచి బయటకు తీసుకువస్తుండగా, చెవిరెడ్డి ఒక్కసారిగా తాను నిర్దోషినంటూ నినాదాలు చేశారు. తనను ఈ కేసులో అన్యాయంగా ఇరికించారని ఆయన ఆరోపించారు.ఇదిలా ఉండగా, గడిచిన రెండు రోజుల విచారణలో చెవిరెడ్డి నుంచి సిట్ అధికారులకు ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని తెలుస్తోంది. అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మూడో రోజు విచారణ కీలకంగా మారింది. కేసులో కీలక సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు

# జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ డా. రాయపాటి శైలజ

జంగారెడ్డిగూడెం, జూలై 3, (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లాలో మహిళా కమిషన్ చైర్మన్ విస్తృతంగా పర్యటించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ బాధితులకు సత్వరమే న్యాయ పరిష్కారం జరిపేందుకు కృషి చేస్తామని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ డా. రాయపాటి శైలజ అన్నారు. హనుమాన్ జంక్షన్ లోని శక్తిసదన్, ముసునూరు గురుకుల పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోవున్న వన్ స్టాప్ సెంటర్ ను తనిఖీ చేశారు. ప్రతి జిల్లాలో ఏర్పాటుచేసిన ప్రిమారిటల్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. తదుపరి టిటిడి కళ్యాణమండపం వద్దనున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను సందర్శించారు. బాధిత మహిళల సహాయంకోసం ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ లో మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు ఆమె దిశా, నిర్దేశం చేశారు. వన్ స్టాప్ సెంటర్ తనిఖీ సమయంలో సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ రకాల సేవలపై ఆమె ఆరాతీశారు. నమోదవుతున్న కేసుల రిజిస్టరు, వైద్య సదుపాయం, తదితర అంశాలను పరిశీలించారు. మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల హింసలపై ఒకేచోట అన్నిసేవలు అందించడానికి వన్ స్టాప్ సెంటర్ వెన్నెముకలాంటిదని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు అన్యాయం జరగకూడదనేదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. ఒకవేళ అన్యాయం జరిగితే దోషులకు అదే ఆఖరిరోజని ఆమె పేర్కొంటూ



దోషులకు శిక్ష పడే విధంగా పోలీస్ వారికి కూటమి ప్రభుత్వం పూర్తి స్వచ్ఛనిచ్చిందన్నారు. సోషల్ మీడియా వేదికగాఎవరైనా మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా సాధికారితే ధ్యేయంగా పనిచేస్తూ సమాజంలో మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులను, అఘాయిత్యాలను నిరోధించేందుకు కమీషన్ కృషి చేస్తుందన్నారు. వన్ స్టాప్ సెంటర్ ద్వారా సేవలు పొందేందుకు, ఫిర్యాదులు అందించేందుకు 181 హెల్ప్ లైన్ ను సంప్రదించవచ్చన్నారు. సమాజంలో యువతలు ఎక్కువగా మోసపూరిత మాటలు సోషల్ మీడియాకు ప్రభావితులై అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గృహహింస, వేదింపులు, మహిళల అక్రమ రవాణా, వరకట్న వేదింపులు, సైబర్ నేరాలు, కిడ్నాప్,



బాల్యవివాహాలు, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. కేసులు తగ్గించే విధంగా సంబంధిత సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. హనుమాన్ జంక్షన్ లో శక్తిసదన్ లో వుండే బాధిత మహిలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో మహిళా ఉపాధి అవకాశాలు, అవసరమైన సహాయం అందించడం జరుగుతుందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి. సుజాత, నోడల్ అధికారి స్వరాజ్య లక్ష్మి, సిడిపివో రాజశేఖర్, ఈవో మల్లిక, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ నిర్మల, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. సుబ్బారావు, తహశీల్దారు గాయిత్రీ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నపవనీ పంచాయతీ లో మహాత్మగాంధీ ఉపాధి హామీ పనులను పరిశీలించి ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు



లింగసముద్రం, మండలం రిపోర్టర్ – కె సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలం చినపవని గ్రామ పంచాయతీ లో ఇంటి ఇంటికి గార్బేజ్ కలెక్షన్ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈసందర్బంగా మరికొని పనులనుకూడా సందర్శించారు స్వపక్ సెంటర్,ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం జరుగుతున్న విషయాన్ని పరిశీలించడం జరిగినది మరియు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కొలతలు ప్రకారము పనులు చేయవలసినదిగా మరియు ఒకరి బదులు ఒకరు రాకుండా చూడవలసినదిగా ఉపాధి శ్రామికులకు తెలియపరచడం అయినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు మరియు పంచాయితీ లో మనోహర్ పంచాయతీ కార్యదర్శి రషీద్ మరియు క్షేత్ర సహాయకులు రాఘవులు పాల్గొన్నారు.

# మాచర్ల రోటరీ క్లబ్‌కు 14 అవార్డులు

మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్)
రోటరీ జిల్లా 3150 కు సంబంధించి 2024-25 సంవత్సరానికి రోటరీ సేవా అవార్డుల ప్రధాన కార్యక్రమం హైదరాబాదులోని గౌరీ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ స్థాయి సేవా కార్యక్రమాల నిర్ణయం లో భాగంగా రోటరీ జిల్లా 3150 నిర్దేశించిన కార్యక్రమాల ద్వారా రెండు సిల్వర్, రెండు బ్రాంజ్ పతకాలను, క్లబ్ చేసిన ప్రత్యేక గుర్తింపు కలిగిన ప్రాజెక్టుల ద్వారా రెండు అవార్డులను, క్లబ్బు నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలు గుర్తింపు ద్వారా 8 సర్టిఫికెట్లను, రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల కార్యవర్గ సభ్యులు, అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్యఅందుకున్నారు. వీటితో పాటుగా వ్యక్తిగత అవార్డులలో భాగంగా "పిల్లర్ ఆఫ్ ది రోటరీ క్లబ్ మాచర్ల " అవార్డును డాక్టర్ కొండవీటి రామకోటయ్య , అమరావతి రీజియన్ ఆఫ్ రోటరీ క్లబ్ లలో రెండవ అత్యున్నత సిల్వర్ అవార్డు పురస్కారాన్ని క్లబ్ కార్యదర్శి నిమ్మగడ్డ సురేఖ అందు కొన్నారు. ఈ అవార్డులు అన్నింటినీ పొందే ఘనత సాధించడంలో కృషిచేసిన క్లబ్ సభ్యులను, పట్టణంలోని సామాజిక సేవ క్లబ్బులను, సహకరించిన సామాజిక కార్యకర్తలకు, కార్యవర్గ సభ్యులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుల కార్యక్రమంలో తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, కర్నాటి శ్రీనివాసరావు,



పఠాన్ నాగుర్ వలి తదితరులు పాల్గొన్నారు. ఇకముందు కూడా ఇంతకంటే ఎక్కువ అవార్డులు పొందడం ద్వారా రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల యొక్క స్థాయిని ని మరింతగా పెంచాలని సభ్యులు అభిలాషించారు.



## కణేకల్ లో "సుపరిపాలనలో తొలి అడుగు"

కణేకల్, మండల విలేకరి – మాల్యం కిరణ్ కుమార్, జూలై 03(శుభోదయం న్యూస్): రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులు గారి ఆదేశాలు మేరకు కణేకల్ మేజర్ పంచాయతీ కొట్టాలవీధి 127 వార్డులో క్లస్టర్ ఇంచార్జి ఆనంద్రాజులు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో కణేకల్ మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జి ఆనంద్రాజులు, బూత్ కన్వీనర్ మహమ్మద్ మరియు యూనిట్ ఇంచార్జిలు బిటి రమేష్, చాంద్ బాషా,నాగభూషణ్, మాబుసాబ్, అల్తాఫ్,నాగరాజు, ఐటీడీపీ పాలెగారి మారుతి, కోరి శేఖర్ పాల్గొనడం జరిగింది.

## బుద్ధం ఫలాలమ్మ తల్లి గుడిలో అమ్మవారిని దర్శించుకున్న బీసీ నాయకుడు ఉప్పాల మురళి గౌడ్

(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : కర్లపాలెం మండలం బుద్ధం గ్రామంలో ఉన్న ఫలాలమ్మ అమ్మవారిని దర్శించుకుని, ఈ రాష్ట్ర దేశ ప్రజలందరూ చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా నమస్కరించుకున్న బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫలాలమ్మ తల్లి ఎంతో సత్యం ఉన్న తల్లిని కోరిన కోరికలు తీర్చే పలాలమ్మ తల్లికి గ్రామంలో ఒక కట్టుబాటుగా పూజలు జరుపుతారని, అమ్మవారి దీవెనలు మరొకసారి అందరికీ ఉండాలని తెలియజేస్తూ, అమ్మవారి పూజలు నిత్యం జరిపే పూజారి కృష్ణమూర్తి కి ధన్యవాదాలు తెలిపారు.





## పట్టిసీమ ఎత్తిపోతల పథకాల మోటార్లు ఆన్ చేసిన మంత్రి నిమ్మల, పోలరం ఎమ్మెల్యే చిర్రి

పోలవరం ప్రతినిధి, శుభోదయం న్యూస్ :
పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి మోటార్ లు ఆన్ చేసి నీటిని విడుదల చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. అనంతరం పట్టిసీమ డెలివరీ పాయింట్ వద్ద గోదావరికి జలహారతి ఇచ్చారు. గోదావరి వరదలు వచ్చిన నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి జిల్లాలను కృష్ణ డెల్టాకు శాస్త్రి యుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పంపులను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను కృష్ణ డెల్టాకు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సదరం స్లాట్ బుకింగ్స్ ప్రారంభం

లేపాక్షి, మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్): సదరం ధ్రువపత్రాలు పొందడం కొరకు ముందస్తు స్లాట్ లు కొరకు ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్ తీసుకొని వెళ్లి 03.07.2025 నుండి గ్రామ/ వార్డు సచివాలయాల్లో ,మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చుని, సదరం సర్టిఫికెట్లు ఉండడంవల్ల విద్యార్థులకు అందవలసిన అన్ని రకాల సౌకర్యాలు అందుతాయని కావున తల్లిదండ్రులు వెంటనే స్లాట్లు బుక్ చేసుకోవలసినది గా శ్రీ సత్య సాయి జిల్లా లేపాక్షి మండలం పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ వి సుబ్బారావు మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు పఠాన్ బాబాద్దీన్ ఖాన్ తెలియజేశారు.

## పులమతిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





లేపాక్షి, మండల రిపోర్టర్ – అమరేష్ (శుభోదయం న్యూస్ ): హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండల పరిధి లోని పులమతి పంచాయతీ లో గురువారం లేపాక్షి మండల అధ్యక్షులు వెంకటాపురం అభి ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రథమంగా బస్టాండులో ఉన్నటువంటి ఆంజనేయస్వామి విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం టిడిపి ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లడానికి ఈ కార్యక్రమాన్ని పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీకు ఏ సమస్య ఉన్నా కూడా ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు మీ ఇంటి దగ్గరకు వస్తారని, మీ సమస్య ఏమైనా ఉంటే వారికి తెలియజేస్తే సమస్యను ఆఫీసు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారని తెలిపారు. తరువాత నాయకుల ఆధ్వర్యంలో పులమతి లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దపల్లెలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, మండల రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్): సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నుండి తనకల్లు మండలం మల్లిరెడ్డిపల్లి పంచాయతీ పెద్దపల్లి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని వివరించి కార్యక్రమంలో పాల్గొన్న కదిరి శాసనసభ్యులు గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారు మరియు సత్యసాయి జిల్లా అధ్యక్షులు కోళ్లకుంట అంజనప్ప,మహిళ %వఇ% ఉమెన్ కమిషన్ మెంబర్ పర్వీన్ బాను,తనకల్లు మండల నాయకులు కార్యకర్తలు,బూత్, క్లస్టర్,యూనిట్ ఇంచార్జిలు,టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# ఈగల్ టీం సంయుక్త స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

జంగారెడ్డిగూడెం, జూలై 3 (శుభోదయం న్యూస్): గురువారం ఉదయం ఏలూరు నగరంలోని పెద్ద రైల్వే స్టేషన్ లో ఈగల్ టీం ఐజి రవికృష్ణ ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఈగల్ టీం ఈగల్ టీం ఎస్పీ నాగేశ్వరరావు ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆర్పిఎఫ్ జి ఆర్ పి పోలీసులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఇందులో భాగంగా కోరమండల్ ఎక్స్ప్రెస్ రైలులో ఆపరేషన్ విజయ పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహించారు అనంతరం ఈగల్ టీం ఐజి రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ టీం ప్రారంభించిన అప్పటినుండి ఇప్పటివరకు 21736 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించామని డ్రోన్ సహాయంతో సాగు చేస్తున్న పంటను గుర్తించి వాటిని నాశనం చేస్తున్నామని తెలియజేశారు స్థానికంగా ఉన్న ప్రజలకు గంజాయి సాగు నేరమని వాటిని చేస్తే చట్టపరమైన కఠిన చర్య తీసుకుంటామనిఇప్పటికే అవగాహన కల్పిస్తున్నామని కొందరిపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు ఈగల్ టీం 370 గ్రామాలపై ప్రత్యేకంగ ఉంచిందని

వారిలో అనుమతులుగా ఉన్న 359 మందిపై కూడా నిఘా పెట్టిందని ఆయన అన్నారు

ఇక్కడ ఉన్న వీరికి ప్రత్యామ్నాయ పంటలు పెంచుకునేందుకుగాను విత్తనాల సరఫరాను కూడా ప్రభుత్వమే చేస్తుందని ప్రభుత్వం తరఫున ఈగల్ టీం చేస్తుందని తెలిపారుఈగల్ టీం ముఖ్య ఉద్దేశం మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దటమేనని అందుకు కావలసిన అడుగులను ఈ విభాగం వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. డ్రోన్ల సహాయంతో పోలీసింగ్ నిర్వహించడంతో కొంత ఈ సాగు చేసేవారిలో పూర్తిస్థాయి భయం ఏర్పడిందని ఆయన తెలిపారు అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి పంటను పూర్తిగా ధ్వంసం చేసినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ఒరిస్సా నుండి చిన్నచిన్న మొత్తాలలో గంజాయిని సరఫరా చేస్తున్నట్లు తాము గుర్తించామని వీటిని నిర్మూలించేందుకే రైళ్లల్లో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని ఆయన మరో మారు స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణా వాటి నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసిందని ఎవరైనా అనుమానితులు ఉన్న అనుమానం వచ్చిన వెంటనే 1972 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే ఈగల్ టీం ఇంకొంచెం ముందడుగు వేసి గంజాయి అక్రమ రవాణా దారుల ఆస్తులను సైతం జప్తు చేస్తుందని ఈ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతుందని కొంతమంది ఆస్తులు ఎప్పటికి జప్తు చేశామని కూడా ఆయన తెలిపారు ఎన్ డి పి ఎస్ యాక్ట్ చాప్టర్ 5 ప్రకారం ఈ కేసులో నమోదు చేస్తున్నామని మరో పదహారు మంది పై కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఇక వలస కూలీల విషయానికి వస్తే కొందరు వలస కూలీలు వచ్చి వెళ్లే సమయాలలో వారు పనిచేసే యజమానులు వారి సామాగ్రిని తరచుగా తనిఖీ చేస్తూ ఉండాలని ఏమాత్రం అనుమానం వచ్చిన వెంటనే 1972 నెంబర్ కు సమాచారం



ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఆపరేషన్ విజయలో భాగంగా ఈగల్ టీం ఏలూరు జిల్లా పోలీసులు జి ఆర్ పి ఆర్ పి ఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించామని తెలియజేశారు. ఏలూరు జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేసేందుకు తాము పూర్తిగా కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక పద్ధతులలో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కూడా ఆయన తెలిపారు. ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు 20 కేసులు నమోదు చేశామని వాటిలో 700 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని 45 మందిని అరెస్టు చేసి 11 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. ఎవరిపైన నా అనుమానం ఉంటే వెంటనే 112 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు వారి వివరాలను గోపిక ఉంచుతామని కూడా ఆయన తెలిపారు. విద్యార్థులు బాలురు ఎవరైనా గంజాయి క బానిసలు అయితే అటువంటి వారి అలవాట్లను తొలగించేందుకు డి అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని వారిని డి అడిక్షన్ సెంటర్లలో చూపించి కౌన్సిలింగ్ ఇప్పించాలని వారి తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఇలా విద్యార్థులకు గంజాయిని సరఫరా చేసే వ్యక్తుల వివరాలు తెలిసినట్లయితే తల్లిదండ్రులు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కూడా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ మూడో పట్టణ సిఐ కోటేశ్వరరావు ఎక్సైజ్ సీఐ ధనరాజు జి ఆర్ పి డి ఎస్ పి రత్నరాజు రైల్వే లైన్ ఇన్స్పెక్టర్ ఎంబి దుర్గారావు ఏలూరు జి ఆర్ ప ఎస్సై సైమన్ ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ బెన్నీ ఆర్పిఎఫ్ ఎస్ఐ ధనుష్ ఏఎస్ఐ వివి రత్నం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జయరామిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):సర్వాయపల్లె వద్ద ఇటీవల జరిగిన రిత్విక్ టిప్పర్ ప్రమాదం బద్వేలు నియోజకవర్గాన్ని విషాదంలోకి నెట్టింది. ఈ ఘోర ప్రమాదంలో బి కోడూరు మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన గుంత జయరామిరెడ్డి మృతి చెందడం తీవ్ర విషాదం. ఈ నేపథ్యంలో ఈరోజు గుంతపల్లి గ్రామానికి వెళ్లి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు జయరామిరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటాం ఎమ్మెల్సీ గారు తెలిపారుకంపెనీ నిర్లక్ష్యం తీవ్రంగా తప్పు %-% కఠిన చర్యలు అవసరం రిత్విక్ కంపెనీ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఇకపై ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది," అని ఘాటుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఓబుల్ రెడ్డి మాధవరెడ్డి, జడ్పిటిసి దావీదు, సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బి కోడూరు సర్పంచ్ ముని రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి, ఓ. సుధాకర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, కె. వెంకటరామిరెడ్డి, కొండ వెంకటరామిరెడ్డి, ముడియాల సుబ్బారెడ్డి,గుంత జయరాం రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు

## సుపరిపాలనలో తొలి అడుగు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈరోజు బద్వేలు మున్సిపాలిటీలోని 18 వ వార్డు సుందరయ్య కాలనీ, త్యాగరాజ్యా కాలనీలలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి గారు పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించుకుంటూ అందించబోయే పథకాల గురించి చెబుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి సంక్షేమం దిశగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి చంద్రబాబు గారు అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసే చంద్రబాబుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోసన్న బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్



పార్థసారథి, రైస్ మిల్ ప్రసాద్, జీవీ సుబ్బారెడ్డి, యానాద రెడ్డి, మిత్తి కాయల రమణ, లకిడి విజయ్, శివయ్య స్వామి. 18వ. వార్డ్ ఇంచార్జ్.బద్వేల్ శివకుమార్. బద్వేల్ వెంకటసుధ. జయమ్మ. నాగేశ్వరావు. శ్రీనివాసులు. వెంకటసుబ్బయ్య. శ్రీరాములు. పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన మమత హాస్పిటల్ యజమాన్యం



జంగారెడ్డిగూడెం, జులై 3 (శుభోదయం న్యూస్ ): జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుంచె విజయ్ భార్య జీవనజ్యోతి గత కొద్ది రోజులుగా కడుపులో కణితులు ఉండటం వలన కడుపు నెప్పితో చాలా బాధపడుతుంది. ఆపరేషన్ చేయించడానికి సరిపడా ఆర్థిక స్తోమత లేకపోవడం %చీ=% ఆరోగ్య సేవ (ఆరోగ్యశ్రీ) పూర్తిగా వర్తించకపోవడం కొంత వర్తించటం వలన ఇబ్బంది పడుతున్నారు. వారిని జంగారెడ్డిగూడెం మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం వల్లూరి రవితేజ (చిన్ని) గారికి తెలియజేసి ఉచితంగా ఆపరేషన్ చేయించటమైనది. ఈ సందర్భంగా పేషెంట్ జీవన్ జ్యోతిని పలకరించి ఆపరేషన్ చేసిన డాక్టర్ జ్యోత్స్న రాణి గారికి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా మమత హాస్పిటల్ యాజమాన ముఖ్యంగా వల్లూరి రవితేజ (చిన్ని) గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఆర్థిక స్థోమత లేని చిన్న చిన్న కుటుంబాల వారిని ఆదుకుంటూ వైద్యం అందిస్తున్న జంగారెడ్డిగూడెం మమత హాస్పిటల్ వారికి ధన్యవాదాలు.

## శ్రీ వెలిశెట్టి హరి రాయల్ శ్రద్ధాంజలి ఘటించిన బద్వేల్ బలిజ సంఘం కుటుంబీకులు....

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): రాయలసీమ బలిజ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వెలిశెట్టి హరిరాయిల్ నిన్నటి దినమున అనారోగ్యంతో నెల్లూరు జిల్లాలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ బలిజ సంఘం నాయకులు అక్కడికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి బద్వేల్ బలిజ సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య గారు ఉపాధ్యక్షులు కొరపాటి సురేంద్ర పెరుగు వెంకటయ్య కార్యదర్శి కొంకుల వెంకటరమణ లాయర్ మువ్వ నరసింహులు అగ్రహారం జనసేన కార్యకర్త తోట బాలచంద్రుడు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికి వెయ్యికోట్లు కేటాయింపు : యార్లగడ్డ

గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గూడవల్లి గ్రామంలో గురువారం ఉదయం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన యార్లగడ్డ ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన ఈ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యాన్ని గురైన గ్రామాలను తమ ప్రభుత్వం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రైతుల వద్దనుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో సొమ్ము చెల్లించి రైతుల అవసరాలను తీర్చినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన ధాన్యం సొమ్ము రూ.1674 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించినట్లు యార్లగడ్డ వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర ప్రజలందరూ ఆయనకు మద్దతుగా నిలవాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత సంవత్సర కాలంలో గన్నవరం నియోజకవర్గంలో రూ. 614కోట్లఖర్చుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు యార్లగడ్డ చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్, యూనిట్ ఇన్ ఛార్జ్ సొంగ సంతోష్ కుమార్, బి ఎలా ఏ సొంగ చంద్ర శేఖర్ బాబు, టీడీపీ నాయకులు జొన్నలగడ్డ మంగపతి, నేర్సు శ్రీకాంత్, రాజేష్ రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ మండల అధ్యక్షులు గొడ్డల చిన్న రామారావు, గుడవల్లి నరసింహారావు, ముల్పూరి సాయి కళ్యాణి, దాసరి మహేష్, కోనేరు సందీప్ పరుచూరి నరేష్, చల్లగాలి సునీల్ కంచర్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు



## విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన వ్యవసాయ అధికారులు.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల లోని పలు విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ.తనిఖీలో భాగంగా దుకాణాల యందు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, విత్తన నిల్వలను, విత్తన కంపెనీల అనుమతి పత్రాలను పరిశీలించి, సరియైన ధృవీకరణ పత్రాలు లేనందున సుమారు 21 లక్షలు విలువైన విత్తనాల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజనేయ మాట్లాడుతూ కేవలము వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే అమ్మకాలు చేయాలని, అలాగే స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ సరిగా నిర్వహించుకోవాలని అదే విధంగా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరల కు విక్రయించరాదని , విత్తనం కొన్న ప్రతీ రైతుకు బిల్లు ఇవ్వాలని హెచ్చరించారు.





# సుధాకర్ మృతి టీడీపీకి తీరనిలోటు : యార్లగడ్డ

గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : టిడిపి నాయకులు గుడ్డేటి సుధాకర్ ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. టిడిపి నాయకులు సుధాకర్ వారం రోజుల క్రితం అనారోగ్యాన్ని గురికాగా కుటుంబ సభ్యులు చిన్నఆవుటపల్లి వైద్యశాలలో చేర్పించి చికిత్సనందిస్తున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి గురువారం ఉదయం వైద్యశాలలో కన్నుమూశారు. సుధాకర్ మృతదేహాన్ని స్వగ్రామమైన ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామానికి తరలించారు. సుధాకర్ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు పొట్టిపాడు గ్రామానికి చేరుకుని సుధాకర్ మృదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధాకర్ కుటుంబ సభ్యులకు సానిభూతిని తెలిపి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసే సుధాకర్ ఆకస్మిక మరణం తనను కలచివేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన విజయం కోసం సుధాకర్



ఎంతగానో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. సుధాకర్ కుటుంబ సభ్యులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు కొలుసు రవీంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈసరి రవికుమార్, అట్లూరి




నాని, కడియాల బాబు, కుందేటి చంద్రశేఖర్, గండేపూడి నితీష్, బొప్పన హరికృష్ణ, కోనేరు సందీప్, పోతినేని రామకృష్ణ తదితరులు సుధాకర్ మృత్యానికి నివాళులర్పించారు.

# జులై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి

## -ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెవి రమణ

జంగారెడ్డిగూడెం, జూలై 3, (శుభోదయం న్యూస్): కార్మిక ఉద్యోగ రైతు సమస్యలపై జులై 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుని జయప్రదం చేయాలని బుట్టాయిగూడెం మండలం కే ఆర్ పురం లో సివిల్ సప్లై గిరిజన కార్పొరేషన్ హమాలీల జనరల్ బాడీ జరిగింది ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ప్రచురించిన దేశ కార్మిక వర్గానికి వ్యతిరేకమైన కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వివరిస్తూ ప్రచురించిన పుస్తకాన్ని విడుదల చేయడమైనది ఈ సందర్భంగా కెవి రమణ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మికుల వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక వర్గానికి కనీస వేతనం ఇరువై అరువేల రూపాయలు చేయాలని భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలి ప్రమాద మరణానికి 10 లక్షలు సహజ మరణానికి ఐదు లక్షలు నిర్మాణ కార్మికులకు ఇవ్వాలని



కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని హమాలి ఆటో మోటార్ తదితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని .ఉపాధి కార్మికుల వేతనాన్ని రోజుకు ఆరు వందలు చేయాలని కేంద్రం తీసుకు వస్తున్న రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని నూతన ఫేన్సన్ విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లతో జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఈ సమ్మెకు ఉద్యోగ కార్మిక రైతులు మొత్తం అన్నివర్గాలు సంపూర్ణ మద్దతు తెలియజేసి పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కత్తుల రాజేష్ కొర్స కిశోర్ కొవ్వాసు సాయి కొర్స రవి దేవరపల్లి రాజు మడకం రాజేష్ కుమార్ పూనెం ప్రసాద్ అనిల్ కుమార్ పి రమణ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పై అసత్య ప్రసారం చేసిన ట్రూ పాయింట్ పత్రిక ఎండి అరెస్ట్

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జంగారెడ్డిగూడెం, జులై 3, (శుభోదయం న్యూస్): ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై చేసిన అసత్య ప్రచారం ట్రూ పాయింట్ పత్రిక ఎండీ పాదం మూర్తి నాయుడు అరెస్ట్ పై ఎమ్మెల్యే పత్రికా సమావేశం.ఇటువలే పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై అసత్య కథనాలు ఆరోపణలు చేసిన ట్రూ పాయింట్ పత్రిక ఎండీ పాదం మూర్తి నాయుడు పై పోలీసులు తీసుకున్న చర్యలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు.పత్రికకు ఎటువంటి అనుమతులు లేకుండా బెదిరింపులకు పాల్పడిన పాదం మూర్తి నాయుడు కి కాలం చెల్లిందన్నారు.గౌరవ ప్రధానమైన పాత్రికేయ వృత్తిని అడ్డుపెట్టుకొని పలువురుపై అసత్య ఆరోపణలతో పాటు కథనాలను ప్రచురించి బ్లాక్ మెయిల్ పాల్పడటం నిజమైన జర్నలిజానికి మచ్చ తెచ్చే విధంగా ఉంటుందన్నారు. ఇటువంటి బ్లాక్మెయిలర్స్ వల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సమాజంలో జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా ఉండాలని, మంచి మంచి సమస్యలను వెలికి తీసి సమాజానికి తోడ్పడాలని ఎమ్మెల్యే అన్నారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలకు తెరలేపితే ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యూట్యూబ్ ఛానల్స్ వెబ్ పత్రికల్లో కూడా అసత్యాలను



ప్రచురించడం మానుకోవాలని లేదంటే కటకటాల పాలవటం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. మీడియా అంటే అపారమైన గౌరవం అని అన్నారు.ప్రతిపక్షాలకు సంబంధించిన వ్యక్తులు అసత్య ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అటువంటి వారికి కూడా రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పటం ఖాయమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.ట్రూ పాయింట్ పత్రిక ఎండి మూర్తి నాయుడు పై పరువు నష్ట ధావాకు కూడా రంగ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



నెల్లూరు జిల్లా ప్రతినిధి – శ్రీనివాసులు శుభోదయం న్యూస్ ( సైదాపురం): నెల్లూరు జిల్లా సైదాపురం మండలం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు దేవవేమూరు (కట్టుబడి పల్లి )కలిచేడు గ్రామపంచాయతీలో గడపగడపకు "సుపరిపాలన లో తొలి అడుగు" కరపత్రాలు ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర , ఎంపీడీవో రవీంద్రబాబు, మండల కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, దిలీప్ నాయుడు, కారణం శ్రీనివాసులు నాయుడు, టిడిపి యూత్ నాయకులు ఇదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మౌలిక సదుపాయాల కల్పనకు పశుసంవర్ధక శాఖ 80 వేల విరాళం




జంగారెడ్డిగూడెం, జులై 3 (శుభోదయం న్యూస్): సామాజిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్స్ వైటల్ సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధికి పశు సంవర్ధక శాఖ ద్వారా విరాళంగా రూ. 80 వేల చెక్కును ఆశాఖ జాయింట్ డైరెక్టర్ పి. గోవిందరాజులు జిల్లా కలెక్టర్ వారికి అందజేశారు. స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని అందిపుచ్చుకుని హాస్టళ్లు, భవిత కేంద్రాలు, క్రీడా సౌకర్యాలు తదితర కీలకమైన సామాజిక మౌలిక సదుపాయాల కార్యక్రమాలకు గణనీయమైన నిధులను సమీకరించాలనే దృఢ సంకల్పంతో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారి సూచనలతో సమిష్టి బాధ్యత మరియు స్ఫూర్తితో, పశు సంవర్ధక శాఖ సిబ్బంది స్వచ్ఛందంగా ఈ గొప్ప కార్యక్రమానికి రూ.80 వేలను చెక్ రూపంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు గౌరవ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కి అందజేశారు.

# ఘనంగా మేడవరపు విద్యాసాగర్ పుట్టినరోజు వేడుకలు

జంగారెడ్డిగూడెం, జూలై 3 (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడవరపు విద్యాసాగర్ పుట్టినరోజు వేడుక బుధవారం ఘనంగా జరిగింది. విద్యాసాగర్ ఇంటి వద్దకు వైయస్ఆర్సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలలు పుష్ప గుచ్చాలు అందించి అభిమానాన్ని చాటుకున్న ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్, వైఎస్ఆర్సిపి మచిలీపట్నం పరిశీలకులు, జెట్టి గురునాధరావు, జంగారెడ్డిగూడెం జడ్పిటిసి పల్నాటి బాబ్జి ల సమక్షంలో, విద్యాసాగర్ తన పుట్టినరోజు కేకును కట్ చేశారు. అనంతరం ఆయనను నాయకులు సత్కరించారు తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, బత్తిని చిన్న కంచర్ల వాసవి రత్నం కౌన్సిలర్లు మానవతమూర్తి చిటికెల అచ్యుతరామయ్య, ఎల్ వెంకటేశ్వరరావు తడికమళ్ళ మురళి, కంచర్ల గీతా కుమారి తో పాటుగా నెట్టు గణేష్ వైఎస్ఆర్సిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆయనను నాయకులు సత్కరించారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, బత్తిన చిన్న. కంచర్ల వాసవి రత్నం, కౌన్సిలర్లు మానవత మూర్తి, చిటికెల అచ్యుతరామయ్య, ఎల్.వెంకటేశ్వరరావు, తడికమళ్ళ మురళి, కంచర్ల గీత కుమారి తో పాటుగా నెట్రూ గణేష్ వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోలవరం ఎమ్మెల్యే



జంగారెడ్డిగూడెం, జూలై 3 (శుభోదయం న్యూస్): ప్రజా సమస్యలపై గమనించడమే కాదు, పరిష్కారం దిశగా వేగంగా చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.. పోలవరం నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారి క్యాంపు కార్యాలయానికి గురువారం స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. పలు సమస్యలపై ప్రజలు నేరుగా పిర్యాదులు అందజేయగా, ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు "ప్రజల సమస్యల పరిష్కారం నా ప్రధాన బాధ్యత. ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా నాకు తెలియజేయాలి. సమస్యలు విని వాటిని వేగంగా పరిష్కరించడమే నా కర్తవ్యం," అన్నారు. అలాగే, ప్రజా సమస్యలు లేకుండా చేయడం తన ముందున్న ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి, సమస్యలు వినటం ద్వారా ప్రజాప్రతినిధిగా తన పాత్రను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహాయం

జంగారెడ్డిగూడెం, జూన్ 3 (శుభోదయం న్యూస్ ): జంగారెడ్డిగూడెం నూకాలమ్మ గుడి ఎదురుగా ఉంటున్న దెయ్యాల నూకరాజు అనారోగ్యంతో ఆకస్మిక మరణం చెందిన కారణంగా కుటుంబం నిరాశ్రయులయింది జంగారెడ్డిగూడెం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుర్తించి వారి కుటుంబానికి మానవతా అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేయడం జరిగింది. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నుండి 5000 రూపాయలు అల్లూరి రామకృష్ణ 2000 రూపాయలుమానవతా మూర్తి 1000 రూపాయలు ఎంపీ గౌడ్ 2000 రూపాయలు ఆకుల ధర్మరాజు 500 రూపాయలు




మొత్తం 10,500 ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు మండల చైర్మన్ ఆకుల ధర్మరాజు మానవతా మూర్తి జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్ ట్రెజరర్ ఇమ్మంది మాధవరావు ఉపాధ్యక్షులు గంధం గోపాలకృష్ణ మానవతా మండల సహకార కమిటీ అధ్యక్షులు గద్దె సత్యనారాయణ దల్లి పెద్ద వీరరాజు రెడ్డి కార్యవర్గ సభ్యులు తన్నీరు రామకృష్ణ సహకార కమిటీ సభ్యులు కర్పూరం వెంకన్న బాబు ఎంపీ గౌడ్ తల్లాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నల్గొండలో ఘనంగా మదర్ మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం

నల్గొండ, (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా నల్గొండ టౌన్ నందు రామగిరి ఏరియా సంబంధించిన, ఆర్, డి, ఓ, ఆఫీస్ ప్రక్కన, ఎస్, పి, టి, మార్కెట్ దగ్గర ఉన్న శ్రీ రస్సు రెస్టారెంట్ ఏసి హాల్ నందు, మదర్ మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ వారు ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు, అసోసియేషన్కు సంబంధించిన ముఖ్య నేతలు, గోలి భూపాల్ రెడ్డి చైర్మన్ మరియు అధ్యక్షులు, కస్తూరి రాజు నాయుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ శివరాం రెడ్డి, డి, ఎస్, పి, నల్గొండ, గుమ్ముల మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, బుర్ర శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపాల్ చైర్మన్ నల్గొండ, అబ్బ గోని రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన, బి, ఎం, అర్జున్ రావు అమ్మ అసోసియేషన్ మరియు జేఏసీ చైర్మన్ మరియు అధ్యక్షులు హైదరాబాద్, శిగలం బట్ల యాదగిరి తెలంగాణ స్టేట్ మ్యారేజ్ బ్యూరో హెల్పర్ అసోసియేషన్ చైర్మన్ మరియు అధ్యక్షులు, అలాగే తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఈ రెండు రాష్ట్రాల నుండి కూడా మరికొన్ని మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్లుగా నడుపుతున్న మరి కొంతమంది కూడా హాజరుకాగా, తెలంగాణ ఆల్ క్యాస్ట్ మ్యారేజ్ బ్యూరో. షేక్ రఫీ, ముదిరాజ్ క్యాస్ట్ సంబంధించిన అధినేత మరి కొన్ని క్యాస్ట్ కు సంబంధించిన అసోసియేషన్లు కూడా హాజరయ్యారు, అలాగే మాలోతు హనుమంతు మరి కొంతమంది హాజరు కాగా, ఆంధ్ర రాష్ట్ర అనంతపురం జిల్లా బీరప్ప మ్యారేజ్ బ్యూరో నారాయణ, అలాగే కడప, కర్నూలు, తిరుపతి, మరికొంతమంది జిల్లాల వారీగా కూడా రావడం జరిగింది, అలాగే మ్యారేజ్ మీడియేటర్స్ కూడా పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన చాలామంది మీడియేటర్స్ కు అసోసియేషన్ అధినేతలకు మదర్ మ్యారేజ్ బ్యూరో హెల్పర్ అసోసియేషన్ అధినేతలు శాలువాలు తో, స్టిల్స్ బహుకరించి సన్మానం చేశారు, హైదరాబాద్ అమ్మ అసోసియేషన్ పాటు మరికొంతమంది మహిళ మీడియేటర్స్ ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం ఘనంగా జరిగింది, ఫంక్షన్ హాల్ హౌస్ ఫుల్ కావడం విశేషం, కార్యక్రమం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు జరిగిన కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనాలు కూడా ఎక్కడ లోటు రాకుండా అందుబాటులో అరేంజ్మెంట్ చేశారు, అప్పుడప్పుడు బిస్కెట్స్ ప్యాకెట్స్ వాటర్ బాటిల్స్ కూడా అరేంజ్మెంట్ బాగా చేశారు, సమావేశంలో ముఖ్య నేతలు ముఖ్యమైన విశేషాలు గురించి ప్రసంగించారు, సమావేశానికి ముందు మహిళ మీడియేటర్స్ దీపారాధన జ్యోతి వెలిగించి





వందేమాతరం గీతంతో మొదలుపెట్టారు, ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమం వివరాలు తెలియజేసిన అనంతపురం జిల్లా బీరప్ప మ్యారేజ్ బ్యూరో నారాయణ, ప్రతి మీడియేటర్స్ కలిసి ఉంటే కలదు సుఖం, ప్రతి అసోసియేషన్ లోని మీడియేటర్స్ కలసి ఉంటే కలదు నివాసమైన శాంతి జీవితం, మీడియేటర్స్ ఐకమత్యమే మహా జీవితం ఐకమత్యమే మహాబలం అన్నారు



## నిరుపేద మహిళ వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన.... ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

రేగొండ, మండల రిపోర్టర్ – మంతెన సురేష్ (శుభోదయం న్యూస్):

రేగొండ మండల కేంద్రంలో కనపర్తి గ్రామానికి చెందిన సాదు కృష్ణవేణి %ఔ/శీ% వినీత్ వీరిది నిరుపేద కుటుంబం కృష్ణవేణి గత కొంతకాలం నుండి తలలో రక్తం గడ్డ కట్టిన సమస్యతో బాధపడుతూ ఉండడంతో వారి కుటుంబం ఆమె కోసం అప్పు చేసి ఆమెతలకు ఆపరేషన్ చేయించారు మళ్లీ నెల తర్వాత మందుల కోసం హాస్పటల్ కు వెళ్లడానికి వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో అప్పుగా డబ్బుల కోసం ఎవరిని అడిగిన డబ్బులు ఇవ్వకపోవడంతో బాధపడుతూ ఉండగా ఆ ఊరిలోని కొందరు జయశంకర్ ఫౌండేషన్ గురించి చెప్పడంతో వెంటనే వారు జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన చైర్మన్ అయిలి మారుతి గారు వారి ఇంటికి వెళ్లి ఆమె వైద్యానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మరియు ఆ ఊరి మాజీ సర్పంచ్ అన్నారపు సువర్ణ రాజు, ఆకుల ప్రతాప్, సాధు సలేందర్, తోట ఈదయ, గోశాల వివేక్, మొర్రి గణేష్, మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సిబిఐటిలో 5వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




హైదరాబాద్, శుభోదయం న్యూస్: చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , గండిపేట విద్యార్థుల జీవితాలలో ఒక ముఖ్యమైన ఘట్టమైన 5వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జూలై 4, 2025 (శుక్రవారం) నాడు, కళాశాల క్రికెట్ మైదానంలో అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి హాజరై డిగ్రీలు ప్రదానం చేయనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పరీక్ష నియంత్రకుడు ప్రొఫెసర్ కె. శశికాంత్, మరియు ఇన్ఫోసిస్ సంస్థలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ (డెలివరీ పార్టనర్) శ్రీ విద్యాసాగర్ నరసింహన్ పవూర్ గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 1200 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందుకోనున్నారు. విద్యార్థుల అకడమిక్ విజయం మరియు వృత్తిపరమైన ప్రస్థానానికి ఇది ఒక గర్వకారణమైన మైలు రాయిగా నిలవనుంది. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్ కార్యక్రమాలకి శుభాకాంక్షలు తెలిపారు.

## అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం

ఆలేరు, శుభోదయం న్యూస్:



అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవ (జూలై 3) సందర్భంగా మాజీ డైరెక్టర్ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ మన ముందు తరం వారు.. బయటికి వెళ్లేటప్పుడు కూడా ఓ వస్త్రంతో కుట్టిన సంచిని తీసుకెళ్లేవారు. మరిప్పుడు.. ఇంటి నుంచి ఉత్తి చేతులతోనే వెళ్లిషాపింగ్ చేస్తాం ప్లాస్టిక్ బ్యాగు లో వేసుకొని ఇంటికి మోసుకొస్తాం ఒక్కసారి వాడి పడేసి ప్లాస్టిక్? రక్కసిని ఇలా పెంచిపోషిస్తున్నాం. చివరికి నేలంతా ప్లాస్టిక్ మయం చేస్తున్నామని అని అన్నారుఈ పాపం మన అందరిది కనుకప్లాస్టిక్ వాడకం మనమే మానివేస్తే కొనేవారు లేకతయారీదారులు ప్లాస్టిక్ కంపెనీలు మూసివేస్తారు అని అన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన విశ్వభారతి యజమాన్యం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు, విశ్వ భారతి స్కూల్ అధినేత బందారపు యాదగిరి గౌడ్ కి ధన్యవాదాలు**

**ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్ మహారాజ్**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గం ఎన్టీపీసీలోని విశ్వ భారతి హై స్కూల్లో షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ద్వారా బెస్ట్ అవైలబుల్ పథకంలో చేరిన విద్యా ర్థులకు ప్రభుత్వం అందించాల్సిన పాఠ్య పుస్తకాలు,నోటుబుక్స్, స్కూల్ ఫీజు మినహాయింపు, యూనిఫామ్, షూస్, అందకపోవడం పై తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత,ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూప్పక సంతోష్ మహారాజ్ దృష్టికి తీసుకురాగ, ఆయన వెంటనే స్పందించి తల్లిదండ్రులను పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించారు, మంత్రివర్యులు, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష కి ఫోన్ ద్వారా షెడ్యూల్ క్యాస్ట్ కార్పొరేషన్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రైవేట్ యజమాన్యంతో మాట్లాడి విద్యార్థులకు పుస్తకాలు ఇప్పించమని కొరకు. అనంతరం రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్ దృష్టికి విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకెళ్లగా విశ్వ భారతి విద్యాసంస్థల అధినేత యాదగిరి గౌడ్ కి ఫోన్ చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని వసతులు వెంటనే అందించాల్సిందిగా ఆదేశించారు. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూప్పాక సంతోష్ మహారాజ్ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి విశ్వ భారతి విద్యా సంస్థను సందర్శించి, తగిన వసతులపై స్పష్టత కోరారు. తల్లిదండ్రుల విద్యార్థుల బాధలు అర్థం చేసుకొని పెద్ద మనసుతో పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ అందజేసిన అధినేత బందారపు యాదగిరి గౌడ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ హర్ష కి,



బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి , నిరంతరం కృషి చేస్తున్న ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భుష్పక సంతోష్ మహారాజ్ కి విశ్వ భారతి యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూల రవి, పెగడపెల్లి మహెందర్, భూషిపాక గంగారం తదితరులు పాల్గొన్నారు




## తడి, పొడి హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు నగర ప్రజలు అందించాలి

**- రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి**

రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆద్వర్యంలో మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రామ్ నగర్ ప్రాంతంలో ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణకు సంబందించి ఐ ఇ సి ప్రచార కార్యక్రమంలో భాగంగా పోస్టర్ , స్టిక్కర్ విడుదల చేశారు.కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా అవగాహన కల్పించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి ఆటో నగర్ వరకు రాజీవ్ రహదారి వెంబడి ఉన్న చెట్లు , ముళ్ళ పొదలు తొలగించారు. పాత మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న వాటర్ ట్యాంక్ పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ వార్డు అధికారులతో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , కిరణ్ , కమ్యూనిటి ఆర్గనైజర్లు ప్రియ దర్శిని, శమంతకమణి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# నార్కెట్ పల్లి ఎమ్మార్వో ఆఫీస్‌కి తాళం వేసిన విద్యార్థులు

## -పల్లగొర్ల మోదీరాందేవ్

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):నార్కెట్ పల్లి ఎమ్మార్వో ఆఫీస్ బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ 7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి,నార్కట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్,ఎడ్ల మహాలింగం ఆధ్వర్యంలో నార్కట్పల్లి ఎమ్మార్వో ముట్టడించి ఆఫీస్ కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు.వేలాది మంది విద్యార్థులు రాలిగా వచ్చిగేట్లు దూసుకొని ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించారు, తనంతరం ఎమ్మార్వోకి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి నార్కట్పల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి సొంత భవనం నిర్మించాలని నార్కట్పల్లి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయాలని చదువుకునే ప్రతి విద్యార్థికి 20 వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి సంక్షేమ హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి లక్ష 50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు, ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది.ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008 లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలో తోక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి




సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనేపరిష్కరించాలి, లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు.ఈ సమావేశంలో,బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్,ఎడ్ల మహాలింగం, కావట్టి సత్యనారాయణ, మల్లేష్ శిరీష, రమాదేవి, వైష్ణవి, సుకుమార్, వారాహి, మనీషా,మానస తదితరులు పాల్గొన్నారు



## మంథని తహసిల్దార్ కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన....

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత కనుకుంట్ల రమేష్

రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): తేదీ:03-07-2025,గురువారం రోజున మంథని తహసిల్దార్ కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత కనుకుంట్ల రమేష్, ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు తోట హరీష్ గౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# పాల సంఘం చైర్మన్‌ని సన్మానించిన కంచి రాములు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొమ్మిడి వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనని కాంగ్రెస్ పార్టీ గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా డైరెక్టర్లుగా పర్వతం సత్తయ్య, వాకిటి సంజీవరెడ్డి, పర్వతం రాజు కందడి శ్రీనివాస్ రెడ్డి, వరకంతం మమత, కంబాలపల్లి లింగస్వామి, వడ్డేమాన్ ఎల్లయ్య, మంద ప్రేమదాసు, బుగ్గ మల్లయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు వేముల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్య పాఠశాలలో నూతనంగా 35 మంది విద్యార్థులు ప్రవేశం

గోరి కొత్తపల్లి మండలం రిపోర్టర్ మంతెన, సురేష్ (శుభోదయం న్యూస్): గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో జగ్గయ్యపేట గ్రామంలో బడి బాటలో భాగంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రభుత్వము ఇస్తున్న సదుపాయాలను,నాణ్యమైన విద్య వంటి అంశాలను ప్రజల మధ్యకు సమర్థవంతంగా తీసుకొని అవగాహన కల్పించడం వలన ఉపాధ్యాయుల కృషి ఫలితంగా గత సంవత్సరములో పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించడం జరిగినది . ఈ విధమైన కృషి ఫలితంగా పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రవేశం పొందడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అనుభవం కలిగిన ,సమర్థులైన ఉపాధ్యాయులచే ఉత్తమమైన విద్య ప్రమాణాలతో నాణ్యమైన బోధన, గ్రామ ప్రజలకు విశ్వాసము కలిగినందున ,ప్రైవేటు పాఠశాల నుండి మరియు గ్రామ దూర ప్రాంతాలలో చదువుతున్న గురుకుల విద్యార్థుల సైతం జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలకు 35 మంది రావడం జరిగినది ఆరవ తరగతిలో 16మంది, ఏడవ తరగతిలో 9 మంది, ఎనిమత 8వ తరగతిలో7మంది, తొమ్మిదో తరగతిలో 1కరు, పదవ తరగతిలో 2 ఇద్దరు విద్యార్థులు ఈ సంవత్సరం ప్రవేశం పొందడం సంతృప్తినిచ్చిందని ప్రధానోపాధ్యాయులు ఒంటేరు చంద్రశేఖర్ తెలియచేశారు .తల్లిదండ్రుల విశ్వాసం కోల్పోకుండా విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అందరూ కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తుపై పాటుపడతారని ,అధిక శ్రద్ధ తీసుకుంటారని ప్రతిరోజు సాయంత్రం అదనంగా ఒక



గంట విద్యార్థుల బోధనలకు కేటాయించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది. విద్యార్థుల క్రమశిక్షణకై బూట్లు, పిటి డ్రెస్, ఐడి కార్డ్స్, బెల్ట్ టైం అందజేస్తున్నామని తెలిపారు.

# నేడు ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

## -చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్



శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి : జై బావు..జై.. భీం..జై సంవిదాన్ కార్యక్రమలో భాగంగా నేడు శుక్రవారం నగరంలోని ఎల్బి స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ పిలుపునిచ్చారు. శంకర్‌పల్లి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మునిసిపల్, మండలం పార్టీ నాయకుల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ నిర్వహించే సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రేస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతనంగా చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులు విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, పిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహకసమావేశాన్ని జయప్రదం చేయండి

## -తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జూలై 9 న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ 6 తేదీన వలిగొండలో నిర్వహించే సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డిలు పిలుపునిచ్చారు.గురువారం రోజున పత్రిక ప్రకటన విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక చట్టాల,ఉపాధి హామీ చట్ట రక్షణకై,రైతులకు కనీస మద్దతు ధరలను డిమాండ్ చేస్తూ ఈనెల 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక సంఘాలు రైతు,వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమ్మె జయప్రదం కోరుతూ ఈనెల 6 న తేదీన వలిగొండలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సన్నాక సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా పోరాటాలతో 33వ డివిజన్‌లో నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): గోదావరిఖని ప్రాంతంలోని 33వ డివిజన్లో అనేక ఏండ్ల నుండి రోడ్డు నిర్మాణం చేయక అనేక రకాలుగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడ్డారని, మోకాళ్ళ వరకు డ్రైనేజి కుండీలను నిర్మాణం చేసి వదిలేసారని, నూతన రోడ్డు వేస్తే కొన్ని ఇండ్లు తోలిగించాలని ఇండ్లకు మార్కింగ్ పెట్టి తొలగించుకోవాలని అధికారులు ఆదేశాలు జారిచేయడం వళ్ళ స్థానిక ప్రజలు భయాందోళనకు గురైనారని, నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి ఏ ఒక్క ఇంటికి నష్టం జరగకుండా రోడ్డు వేయాలని అధికారులకు సూచించిన వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.బుధవారం రోజున ఎస్ఈ శివానంద్ రోడ్డు పనులును పరిశీలించిన అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ అధికారులు ఇట్టి రోడ్డు 23 ఫీట్ల వెడల్పుతో నిర్మాణం చేస్తామని టెండర్ పిలవడం జరిగిందని, అయితే 23 ఫీట్ల రోడ్డు వెడల్పుతో స్థానిక ప్రజల ఇండ్లకు పూర్తిగా నష్టం జరుగుతుందని కావున 18ఫీట్ల కుదించి స్థానిక ప్రజల ఇండ్లు ఏ ఒక్కటీ కూడ నష్టం జరగకుండా నూతన రోడ్డు నిర్మాణం చేయాలని ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ, ఎస్ ఈ శివనంద్, ఈఈ రామన్ కు వివరించడం జరిగిందని వారు కూడ సానుకూలంగా స్పందించి 33వ డివిజన్ ప్రజల కోరిక మేరకు రోడ్డు పనులు ప్రారంభించిడం హర్షనీయం అని దినేష్ అధికారులకు డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా డివిజన్ లో మరిన్ని గల్లీలో రోడ్లు లేక అస్తవ్యస్తంగా తయారయ్యాయని కావున రోడ్ల నిర్మాణం చెప్పట్టాలని స్థానిక ప్రజల సౌకర్యార్థం కొరకు పార్క్ నిర్మాణం ఏర్పాటు చేయాలని అలాగే వీధి లైట్లు కూడ ఏర్పాటు చేయాలని, వారానికోసారి డివిజన్ లో ఫాగింగ్ చేయాలని ప్రజలు ఎలాంటి రోగాల భారిన పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని దినేష్ కోరారు.





# రాష్ట్ర బిజెపి చీఫ్ రామచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్‌పల్లి బిజెపి నాయకులు



శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్ రాంచందర్ రావును ఆ పార్టీ శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు నగరంలోని ఆయన నివాసంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపీపీ నరసింహ, నేతలు ఉన్నారు.



# ఏకు శ్రీవాణి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాము

### -పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి

తెలంగాణ స్టేట్ బ్యూరో – కడిదల రామారావు (శుభోదయం న్యూస్):
హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. గత మూడు రోజుల క్రితం బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి మృతి గల కారణాలను పాఠశాల ఉపాధ్యాయులను నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోని సంఘటన జరగడం బాధాకరమని, పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి లోపాలని గుర్తించి ఇందుకు కారణమైన వారిపై చర్యల తీసుకుంటామని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి : ఏఈఓ అన్వేష్



అనంతగిరి, జూలై 03, (శుభోదయం న్యూస్): రైతులు అందరూ తమయొక్క పట్టాదారు పాసుబుక్ ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకొని వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ తెలిపారుఈరోజు అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వలన కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ఫసల్ భీమా యోజన పంటల భీమా పథకం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు ఇట్టికార్యక్రమంలో రైతులు కొల్లు సుబ్బారావు గద్దె రామారావు నేరెళ్ళ ముత్తారావు బుర్రా సైదులు రేవూరి శ్రీను అక్కినపల్లి వెంకటేశ్వర్లు మలికంటి మట్టయ్యచిప్పల కనకయ్య మల్సూరు బిక్షం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాయు లింగేశ్వరుడి సేవలో నటుడు బాలాజి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం సినీ నటుడు బాలాజీ కుటుంబ సమేతంగా విచ్చేశారు, ఆయనకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి స్వాగతం పలికి రాహు కేతు పూజలు,వాయు లింగేశ్వడి దర్శన ఏర్పాట్లు చేశారు, దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, సినీ నటుడు బాలాజీ మాట్లాడుతూ వాయులింగేశ్వర స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా వుందని అన్నారు, గత 30 సంవత్సరాల నుండి స్వామి అమ్మ వారిని దర్శించుకొంటున్నానని, దేవాలయం యొక్క శిల్ప కళా నైపుణ్యం ఎంతో అద్భుతమైనదని సంతోషం వ్యక్తం చేశారు.



# అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకే ఏరియా డామినేషన్ కార్యక్రమం :

### -డి.ఎస్.పి నరసింహమూర్తి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
రాత్రి పూట నేర కార్యకలాపాలను తగ్గించడానికి పోలీస్ వ్యవస్థ రాత్రిపూట ఏరియా డామినేషన్'అనే కార్యక్రమాన్ని నిర్వహించుతుంది,ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో రాత్రి ఒంటిగంటకు ఏరియా డామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని పోలీసులు పాల్గొని పట్టణంలోని అన్ని వీధుల నందు ద్విచక్ర ,కార్లతో ,వెహికల్ పెట్రోలింగ్ మరియు గస్తీ నిర్వహించారు.డిఎస్ప మాట్లాడుతూ. అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు ఏరియా డామినేషన్ కార్యక్రమం చేపట్టామని అన్నారు,ప్రతి రోజు జరిగే నేరాలలో ఎక్కువ భాగం రాత్రిపూట,చీకటిలో దాగి ఉంటాయనీ ఇందులో దొంగలు చేసే వివిధ నేర కార్యకలాపాలు కూడా ఉంటాయనీ. పోలీసులు విధుల్లో ఉన్నప్పటికీ,తరచుగా ఈ సంఘటనలను నిరోధించడంలో ఇబ్బందిపడుతున్నారు. దీనికి ప్రతిస్పందనగా,పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో రాత్రిపూట ఏరియా డామినేషన్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు శాంతి భద్రతతో ఉండి, ప్రశాంతంగా నిద్రిస్తారని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు, ఆకతాయిల అల్లర్లు జరగకుండా నిరోధించే విధంగా వెహికల్ పెట్రోలింగ్ ఉంటుందని, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒకటవ పక్కన సిఐ గోపి, బుచ్చి నాయుడు కండ్రిగ సిఐ తిమ్మయ్య,ఎస్ఐ లు నరసింహారావు, రామాంజనేయులు, విశ్వనాథ నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : పట్టణంలోని బాలుర వసతి గృహంలో 16 మంది విద్యార్థులు ఇటీవల కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురైన సంఘటన మరువక ముందే మరల బాలికల వసతి గృహంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దారుణమని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీకాళహస్తి పట్టణంలోని బాలికల హాస్టల్ లోని ముగ్గురు విద్యార్థినులు గురువారం అస్వస్థతకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న ఆయన హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు.అనంతరం హాస్టల్లో జరిగిన పరిణామంపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోరు ముద్ద పోయే.. జెర్రి ముద్ద వచ్చిందని అభివర్ణించారు.గత వైసిపి పాలనలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించే వారిని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక వసతి గృహాల్లో నాసిరకమైన భోజనం అందిస్తూ విద్యార్థులను అవస్థలకు గురిచేస్తున్నారని వాపోయారు.ఇటీవల శ్రీకాళహస్తి





పట్టణంలోని బాలుర వసతి గృహంలో కలుషిత ఆహారం తిని 16 మంది విద్యార్థులు అస్వస్థకు గురై ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీ కాళహస్తీశ్వరుని కృప వలన విద్యార్థులకు ఏమి కాలేదని చెప్పారు. %నా%నేడు బాలికల వసతి గృహంలో ఉదయం విద్యార్థినులకు అందించిన ఉప్మా అల్పాహారంలో జెర్రీ పడడం వలన ఆ అల్పాహారం తీసుకుని అస్వస్థకు గురై ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని అన్నారు. ఇటీవల రాష్ట్ర హోంమంత్రి గృహానికి వెళ్లి భోజనం చేస్తుండగా అందులో నుంచి బొద్దింక రావడం చూస్తే కూటమి ప్రభుత్వం నిర్వహణ ఏ పాటిదో అర్థమవుతుందని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన వారిలో శ్రీ కాళహస్తీశ్వర ఆలయం పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కోడూరు గిరిధర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖ న్యాయవాది, మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్ కుమార్, నారాయణ, జయ సింహా రెడ్డి తదితరులు ఉన్నారు.

# 6వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
పట్టణంలోని 6వ వార్డు 93,94 లో నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గురువారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఒక సంవత్సర కాలంలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపుదల,చదువుకునే పిల్లలకు తల్లికి వందనం, దీపం 2 పథకం ద్వారా మహిళలకు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇచ్చే కార్యక్రమం,నిరుద్యోగ యువతకు డీఎస్సీ 16,394 పోస్టులు విడుదల గురించి అన్నదాత సుఖీభవ రైతాంగానికి అందజేసే కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడి తీసుకొచ్చిన విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్చార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, కార్యదర్శి తీర్థం వెంకటేశ్వర్లు, కోశాధికారి రామచంద్రయ్య, తెలుగు మహిళ నాయకురాలు పద్మజ, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు చాంద్ బాషా,నారాయణ, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమని మండల టిడిపి అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడు తెలిపారు .మండల కేంద్రమైన తొట్టంబేడులో గురువారం నిర్వహించిన "సుపరిపాలనలో తొలిఅడుగు" డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా మ్యునిరాజా నాయుడు మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలనను పారదర్శకంగా నేరుగా చేర్చేందుకు ఈ కార్యక్రమం ఒక విశేషమైన ప్రయత్నంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి, నియోజకవర్గాభివృద్ధికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిమన్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యేకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండలంలో సుపరిపాలన అందించడానికి ఎమ్మెల్యేతో పాటు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, కృష్ణమూర్తి, కమలాకర్, జయచంద్ర నాయుడు, స్థానిక టిడిపి నాయకులు మణి, భాస్కర్, వెంకటేశ్వర్లు పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
శ్రీకాళహస్తిలోని తెలుగుగంగ కాలనీ బిసి బాలికల హాస్టల్ నందు విద్యార్థులు ఉదయం అల్పాహారంలో జెర్రీ ఉండడంతో అల్పాహారం తిన్న ముగ్గురు విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు,వెంటనే కళాశాల సిబ్బంది విద్యార్థినీలను ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించగా విద్యార్థులకు ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హుటా హుటిన శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి చేరుకొని,విద్యార్థినీలను పరామర్శించారు, హాస్టల్ వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.ప్రస్తుతం రాష్ట్రంలో హాస్టల్ ల పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ,గతంలో హోమ్ మినిస్టర్ భోజనం చేసే సమయంలో అక్కడ బొద్దింక రావడం, శ్రీకాళహస్తిలో వరుసగా రెండు హాస్టల్స్ నందు ఫుడ్ పాయిజన్ లాంటి సంఘటనలు జరగడం బాధాకరమని అన్నారు, వీటిపై వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి హాస్టల్ లోని విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన భోజనంతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు,నియోజకవర్గ పరిధిలో జరిగిన సంఘటన మరో సారి పునరావృతం కాకుండా హాస్టల్ లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ,విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన భోజనం అందించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడు, కాసులం రమేష్, కన్నలి ప్రతాప్ రెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

